ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

రంగారెడ్డి

5 జిల్లా వార్తలు

శుక్రవారం 24 మే 2024



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అర్బన్ ఫారెస్ట్ పార్క్



అది 860 ఎకరాల అడవి. గతంలో ఈ అడవిలో లేళ్లు, దుప్పులు లాంటి అనేక జంతువులు ఉండేవి. కానీ, ఇవన్నీ ఇక్కడ నుంచి బయటకు వెళ్లిపోయాయి. వన సంరక్షణ సమితులు ఉన్నపుడు అమెరికా అధ్యక్షుడు కూడా దీనిని సందర్శించి అభివృద్ధికి నిధులు కూడా కేటాయించారు. ఈ అడవిని అర్బన్ ఫారెస్టు పార్కుగా అభివృద్ధి చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించిన గత ప్రభుత్వం కొన్ని పనులను కూడా చేపట్టింది. అయితే, ఈ అర్బన్ ఫారెస్ట్ పార్కు ప్రారంభానికి నోచుకోలేదు. ఈ పార్కును ప్రారంభిస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

కమ్మదనం అర్బన్ ఫారెస్ట్ పార్క్ ప్రారంభమయ్యేనా?

హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు

- వినియోగంలోకి వస్తే విద్యార్థులకు విహార యాత్రలు
- చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వినోదం

షాద్‌నగర్ రూరల్, మే 23: : ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గ్రామ శివారులో హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ రెండేళ్లుగా ప్రారంభానికి నోచుకోవడం లేదు. కమ్మదనం అడవి 860 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఫారెస్ట్ పార్కుగా అభివృద్ధి చెందుతుండటంతో భవిష్యత్ తరాలకు పచ్చని అందాలు పంచనుంది. అంతేగాకుండా అడవికి పూర్వ వైభవం రానుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అడవులను అర్బన్ ఫారెస్ట్ పార్కులుగా అభివృద్ధి చేయాలని భావించి హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో పనులను పూర్తి చేసింది. అయినా, అది ప్రారంభానికి నోచుకోవడం లేదు. అడవి చుట్టూ 11.9 కిలో మీటర్ల పొడవునా ప్రహరీ నిర్మాణం జరిగింది. అడవిలో మట్టి రోడ్లను నిర్మించడంతో పాటు చుట్టూ మూడు మీటర్ల వెడల్పుతో నడిచేందుకు వీలుగా మరో దారిని ఏర్పాటు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన వన సంరక్షణ సమితులు రద్దయిన తర్వాత అడవి పూర్తిగా అంతరించి పోయింది. ప్రస్తుతం అడవిలో జంతువుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గి పోయింది. పార్కు ఏర్పాటు వల్ల జంతువుల సంఖ్య పెరిగేందుకు అవకాశం ఉంటుంది. ఇక్కడ అర్బన్ ఫారెస్టు నిర్మాణంలో భాగంగా పార్కులో 20మంది కూర్చోవడానికి వీలుగా అందమైన నిర్మాణం చేశారు. విహార యాత్రకు వచ్చే విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు వీలుగా మరో షెడ్డు కూడా నిర్మించారు.

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడి దృష్టికి కమ్మదనం అడవి...

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కమ్మదనం అడవిలో ఏర్పాటు చేసిన వన సంరక్షణ సమితుల సమావేశానికి అప్పటి ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు ఉల్ఫెన్‌సన్‌ను నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకువచ్చారు. అడవి అందాలను చూసి ఉల్ఫెన్‌సన్ మురిసి పోయారు. అడవి అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నిధులను కూడా మంజూరు చేశారు. తర్వాత ప్రభుత్వాలు మారడంతో కమిటీలు రద్దయ్యాయి. ఆ తర్వాత ఇక్కడ విలువైన కలప దొంగల పాలైంది. ఏపుగా పెరిగిన టేకు, జిట్రేగి, ఇతర అడవి సంపద కనుమరుగైంది. అనంతర కాలంలో అడవి నిర్లక్ష్యానికి గురి కావడంతో అడవిలో ఉన్న లేళ్లు, దుప్పులు, ఇతర జంతువులు చాలావరకు బయటికి వెళ్లి పోయాయి. మళ్లీ అర్బన్ ఫారెస్ట్ పార్క్ నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. వారాంతాల్లో సేద దీరడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అందువల్ల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పార్కును త్వరగా ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.



ఫారెస్ట్‌లో నిర్మించిన రోడ్లు

విద్యార్థుల తరగతుల నిర్వహణకు నిర్మించిన షెడ్డు



సౌకర్యాలు కల్పించి త్వరలో ప్రారంభిస్తాం



కమ్మదనం ఫారెస్ట్‌లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. అడవి జంతువులకు నీటి వసతి కల్పించాల్సి ఉంది. విహార యాత్రకు వచ్చే వారికి కూడా సౌకర్యాలు లేవు. నేను పార్క్‌ను సందర్శించాను. కేవలం రోడ్డు వేశారు కాని ఇతర వసతులు ఏర్పాటు చేయలేదు. డీఎఫ్‌వోతో మాట్లాడి సంబంధిత మంత్రితో నిధులు మంజూరు చేయించి త్వరగా మిగతా పనులు పూర్తి చేసి పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం.

- వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యే, షాద్‌నగర్



గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఆర్‌బీఐ అధికారులు

ప్రతీ ఒక్కరు బీమా చేయించుకోవాలి

- ఆర్‌బీఐ జిల్లా అధికారి పల్లవి

షాబాద్, మే 23 : ప్రతీ ఒక్కరు బీమా చేయించుకొని ధీమాగా ఉండాలని ఆర్‌బీఐ జిల్లా అధికారి పల్లవి అన్నారు. గురువారం షాబాద్ మండలం చర్లగూడలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ మనీవైస్ ప్రాజెక్టులో భాగంగా వీబీఎస్ - ఎన్‌జీవో ద్వారా ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నిర్వహించారు. అనంతరం గ్రామస్థులకు బీమాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రిజర్వు బ్యాంక్ ద్వారా ప్రవేశపెట్టబడిన పథకాలైన ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి, ప్రధాన మంత్రి సురక్ష బీమా, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అదే విధంగా బ్యాంకు ఖాతాల నిర్వహణ, ఈకేవైసీ, నామినీ, ఆన్‌లైన్ మోసాలపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ జిల్లా ఎఫ్‌ఎల్‌సీ దుర్గాప్రసాద్, ఎంపీడీవో అపర్ణ, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ నవనీత, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

గగనతలంలో విమానం డోర్ తీసేందుకు యత్నం

- ఐపీసీ 258, 336, 290 సెక్షన్ల కింద ప్యాసింజర్‌పై కేసులు
- ప్రయాణికుడికి 41 సీఆర్‌పీ నోటీసులిచ్చిన పోలీసులు

శంషాబాద్ రూరల్, మే 23 : గగనతలంలో విమానం తలుపులు తీసేందుకు యత్నించిన వ్యక్తికి ఆర్జీఐఏ పోలీసులు గురువారం 41 సీఆర్‌పీ నోటీసులు ఇచ్చారు. ఎస్సై అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని గాజులరామారం ప్రాంతానికి చెందిన జిమ్ ట్రైనర్ అనిల్ ఈనెల 21న మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు విమానంలో వస్తున్నాడు. ఈక్రమంలో అతడు మిగతా ప్రయాణికులతో పాటు విమానంలో ఉన్న సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా గగనతలంలో విమానం తలుపులు తెరిచేందుకు యత్నించాడు. దాంతో ప్రయాణికులు, విమాన సిబ్బంది అతడిపై శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయిన తరువాత భద్రతాధికారులకు ఫిర్యాదు చేయగా.. వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు ఐపీసీ 258, 336, 290 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఒకవేళ విమానం తలుపులు తెరుచుకుంటే పెను ప్రమాదం జరిగేది. కానీ, పోలీసులు అతడిపై పైన పేర్కొన్న సెక్షన్లు పెట్టి 41 సీఆర్‌పీ నోటీసులు ఇవ్వడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



ఎన్టీఆర్ కాలనీలో ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

మొయినాబాద్ రూరల్, మే 23: మొయినాబాద్ మండలం హిమాయత్‌నగర్ గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీలో సీసీ రోడ్డుపై మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. రోడ్డు మధ్యలో ఒకటి శిథిలమై ఉండటం మరొకటి పూర్తి తెరిచి ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని కాలనీవాసులు పేర్కొంటున్నారు. వర్షం వచ్చినప్పుడు మ్యాన్‌హోల్‌ను గుర్తించకుంటే ప్రజలు అందులో పడి గాయాలపాలవుతున్నారని.. గ్రామపంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయించాలని.. మరోదానికి మ్యాన్‌హోల్ క్యాప్ ఏర్పాటు చేయించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జూన్ 12 వరకు పనులు పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

కడ్తాల్, మే 23: అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపికైన పాఠశాలల్లో త్వరితగతిన వసతుల కల్పన పనులు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. జూన్ 12వ తేదీ వరకు ఎంపిక చేసిన అన్ని పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్తి చేసి ప్రారంభించాలని ఆమె సూచించారు. కడ్తాల మండలంలో గురువారం అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ పర్యటించారు. వాసుదేవ్‌పూర్‌లో ఎంపికైన అమ్మ ఆదర్శ పాఠశాలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మండల అధికారులతో కలిసి పరిశీలించారు. పాఠశాల భవనాన్ని పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద కడ్తాల మండలంలో 20 పాఠశాలలు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఎంపిక చేసిన అన్ని ఆదర్శ పాఠశాలల భవనాలలో విద్యార్థులకు అనుగుణంగా వసతుల కల్పన పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కడ్తాల మండలంలోని వాసుదేవ్ పూర్, వంపుగూడ, గడ్డమీది తండా, గోవిందాయిపల్లిలో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు ప్రతిమాసింగ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డీఈ శ్రీనివాస్, ఏఈ పరమేశ్, ఎంఈవో సర్దార్ నాయక్, ఎంఎన్‌వో జంగయ్య, తదితరులు ఉన్నారు.



వాసుదేవ్‌పూర్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలలో వసతులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

ప్రభుత్వ బడులను బాగు చేయాలి

మాడ్గుల : ప్రభుత్వం బడులను బాగు చేయాలని.. పాఠశాలలో సమస్యలను తలెత్తకుండా ఉండాలని అమ్మ ఆదర్శ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్టు అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మాడ్గుల మండలంలోని గిరికొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం సందర్శించి భవన మరమ్మతు పనులను పరిశీలించారు. పనులను నాణ్యతగా చేపట్టాలని.. నిధులు సరిపోకుంటే మరిన్ని మంజూరు చేస్తామని చెప్పారు. ప్రతిమాసింగ్ వెంట ఎంపీడీవో సరస్వతి, ఎంపీవో వేజన్న పంచాయతీరాజ్ ఏఈ సూర్యవంశీ తదితరులు ఉన్నారు.

నకిలీ విత్తనాల చెలామణిని అరికట్టాలి

కలెక్టర్ శశాంక



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శశాంక

రంగారెడ్డి అర్బన్ మే 23 : నకిలీ విత్తనాల చెలామణిని అరికట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తన రహిత జిల్లాగా చేసేలా చూడాలన్నారు. వానాకాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో నకిలీ విత్తనాలు చెలామణి కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రైతాంగ ప్రయోజనాలను కాపాడటమే పరమావధిగా అంకిత భావంతో కృషి చేయాలన్నారు. వానాకాలం సాగుకు సంబంధించి సుమారు 4 లక్షలా 45 వేల 428 హెక్టార్ల విస్తీర్ణంలో పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన గురుతర బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ కంపెనీల ద్వారా మార్కెట్‌లలోకి అమ్మకానికి వచ్చిన అన్ని రకాల విత్తనాలను నిరోధించాలని ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి నకిలీ విత్తనాలు జిల్లాలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. నకిలీ విత్తనాల తయారీదారులు, విక్రేతలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గడువు ముగిసిన విత్తనాలను, లైసెన్స్ లేకుండా విక్రయించే వాటిని, ఒక ప్రాంతంలో లైసెన్స్ కలిగి ఉండి వేరేచోట విక్రయాలు జరిపితే వారిపైనా చర్యలు చేపట్టాలన్నారు. స్టాక్ రిజిస్టర్, బిల్‌బుక్ నిర్వహణ వంటి చిన్న చిన్న లోపాలను గుర్తించిన సమయాల్లో వాటిని సవరించుకోవాల్సిందిగా డీలర్లకు సూచించారు. నకిలీ విత్తనాల కేసులతో సంబంధమున్న పాత నేరస్థులను తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జేడీఏ గీతారెడ్డి, వ్యవసాయ అధికారులు, దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులూ దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర చెల్లించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులు తొందరపడి దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. గురువారం జిల్లాలోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాచారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులున్నాయా అని ఆరా తీశారు. ధాన్యానికి తరుగు ఏమైనా తీస్తున్నారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపోను సంఖ్యలో హమాలీలు సేవలందించేలా తగిన ఏర్పాట్లు ఉండాలన్నారు. కలెక్టర్ వెంట డీసీవో ధాత్రి దేవి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మనోహర్ కుమార్ రాథోడ్, సివిల్ సప్లై డీఎం విజయలక్ష్మి, అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులను మే 31 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం పాఠశాలల్లో చేపట్టాల్సిన పనులపై అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌తో కలసి జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ అధికారులతో కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలో కమిటీ ద్వారా ఎంపికైన 1,309 పాఠశాలల్లో పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

నాలుగేళ్లయినా 'నాలుగు లేన్లు' పూర్తికాలే..!

పట్టించుకోని ప్రజాప్రతినిధులు

- చోద్యం చూస్తున్న అధికారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రజలు

శంకర్‌పల్లి, మే 23 : అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం మూలంగా వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిధులు మంజూరై నాలుగేళ్లు గడిచినా.. రోడ్డు పనులు ముందుకు సాగడం లేదు. శంకర్‌పల్లి మున్సిపాలిటీ కేంద్రంలో ఇంద్రారెడ్డి చౌరస్తా నుంచి ఫత్తేపూర్ ఫ్లైఓవర్ వంతెన వరకు నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులకు నాలుగేళ్ల క్రితం అప్పటి మంత్రి సబితాఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. అయితే, ఇప్పటివరకూ ఆ పనులు ముందుకు సాగడం లేదు. సుమారు రూ.3కోట్ల6లక్షలతో 900 మీటర్ల దూరం చేపట్టే రోడ్డును నాలుగు లేన్లుగా విస్తరించడంతో పాటు డివైడర్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంది. కాగా, హైదరాబాద్ రోడ్డు భవనాల శాఖ అధికారులు రోడ్డు కొలతలు చేపట్టి తీగలవాగు వద్ద వంతెన వెడల్పు చేసి రోడ్డు పనులు మాత్రం వదిలేశారు. ప్రస్తుతం రోడ్డు గుంతలమయమై వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నా.. అధికారుల్లో మాత్రం ఎలాంటి చలనమూ లేదు. గుంతల రోడ్డుపై రాత్రిపూట ప్రయాణం చేయాలంటే ప్రమాదాలు కొని తెచ్చుకోవాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకోక పోవడంతో రోడ్డు పనులు పూర్తి కావడం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్‌కు రాజకీయ నేపథ్యం మెండుగా ఉండటంతో పనులు చేయకున్నా.. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు అతడిని ప్రశ్నించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు ఇప్పటికైనా రోడ్డు పనులు జరిగే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



గుంతలు పడిన రోడ్డు

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటాం

నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులు చేపట్టే కాంట్రాక్టర్‌కు ఇదివరకే మూడు నోటీసులు ఇచ్చాం. వివరణ ఇవ్వకపోతే కాంట్రాక్టును రద్దు చేస్తాం. అవసరమైతే రీటెండర్ వేసి పనులు పూర్తి చేయించేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. త్వరలో పనులు చేపట్టేలా చొరవ తీసుకుంటాం.

- చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఏఈ



వంతెన వద్ద అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు



రోడ్డు పనులు పూర్తి చేయాలి



శంకర్‌పల్లి నుంచి ఫత్తేపూర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు నాలుగు లేన్ల రోడ్డు విస్తరణకు మంత్రి శంకుస్థాపన చేసి నాలుగేళ్లు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. రోడ్డు గుంతల మయమై వాహనదారులకు ఇబ్బందిగా మారింది. పనిచేయని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని పనులు ప్రారంభమయ్యే విధంగా చూడాలి.

- రాములు, కౌన్సిలర్, 8వ వార్డు

కల్వర్టు సమస్య పరిష్కారం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

బషీరాబాద్, మే 23: 'అస్తవ్యస్తంగా మురుగునీటి వ్యవస్థ' అనే శీర్షికను మే 19న ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బషీరాబాద్-తాండూరు ప్రధాన రోడ్డు మార్గంలోని కల్వర్టు నిండి మురుగునీరు రోడ్డెక్కిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం ఉదయం ఎక్సావేటర్‌తో కల్వర్టు కింద పేరుకుపోయిన చెత్తను తొలగింపజేసి మురుగు నీటి పారుదలకు తగిన చర్యలు తీసుకున్నారు. ఏట్టకేలకు అధికారులు స్పందించి మురుగు నీటి వ్యవస్థను మెరుగుపర్చడంతో స్థానిక ప్రజలు 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞతలు తెలిపారు.



బషీరాబాద్- తాండూరు ప్రధాన రోడ్డులో చెత్తను తొలగించి మెరుగు పర్చిన కల్వర్టు

నేడు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో విత్తన మేళా

కొడంగల్, మే 23: రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలనే ఉద్దేశంతో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం వారి ఆధ్వర్యంలో శుక్రవారం విత్తన మేళాను నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి రాజురాథోడ్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విత్తన మేళాలో వివిధ రకాల పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తన రకాలు విక్రయానికి అందుబాటులో ఉంచడంతో పాటు పంటల సమగ్ర సమాచారం గురించి శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెంలో జరిగే అవగాహన సదస్సుకు రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న తిరుమలేష్

మేడ్చల్, మే 23(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మేడ్చల్ కలెక్టరేట్‌లో గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి సిబ్బందికి గురువారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిస్ట్రిక్ట్ లెవల్ ట్రైనర్స్ కౌంటింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్, ఈవీఎం కౌంటింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ నోడల్ అధికారి కేశురాం, ట్రైనర్స్ తిరుమలేష్, గోపాల్, రంగాచారి పాల్గొన్నారు.

కోర్టు ఆర్డర్ ఉన్న సర్వే నంబర్లు బ్లాక్ చేయాలి



కోర్టు ఆర్డర్ కాపీని తహసీల్దార్ అందజేస్తున్న బాధితులు

బషీరాబాద్, మే 23: కోర్టు ఆర్డర్ ఉన్న సర్వే నంబర్లను ఇకనైనా బ్లాక్‌లో పెట్టాలని బాధిత మహిళలు గురువారం బషీరాబాద్ తహసీల్దార్ వై.వెంకటేష్‌ను కలిసి విన్నవించారు. మండలంలోని దామర్‌చెడ్ గ్రామానికి చెందిన ఆశన్‌పల్లి మణెమ్మ, ఇద్దరు కూతుళ్లు లక్ష్మీ, శృతి ఈనెల 20వ తేదీన తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి తమ భూమి విషయంలో జరిగిన రిజిస్ట్రేషన్ మోసంపై అధికారులతో వాగ్వివాదానికి దిగి తమకు న్యాయం జరుగకపోతే పెట్రోల్ డబ్బాను తీసి ఒంటిపై పోసుకుని చస్తామని బెదిరించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో మరోసారి బాధితమహిళలు కోర్టు ఆర్డర్ కాపీని తహసీల్దార్‌కు స్వయంగా అందజేశారు. తమను మోసం చేసి వేరొకరికి విక్రయించి రిజిస్ట్రేషన్ చేసిన భూమిని కూడా బ్లాక్‌లో పెట్టాలని తహసీల్దార్‌కు విన్నవించారు.

సమాజాభివృద్ధిలో భాగస్వాములవ్వాలి



అధ్యాపకురాలు శారదను సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు

చేవెళ్ల, మే 23 : విలువలతో కూడిన విద్య నేర్చుకుని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ శారద తెలిపారు. చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2004-06 సంవత్సరంలో ఎంపీసీ చదువుకున్న విద్యార్థులు గురువారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకురాలు శారదను వారు ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఒకరినొకరు సంతోషంగా పలుకరించుకున్నారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, పిల్లలకు ఆస్తులు, అంతస్తులు ఇవ్వకపోయినా చదివించాలని సూచించారు. 18 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకేచోట చేరుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు రమేశ్, నవాజ్, శ్రీనివాస్, రంగయ్య తదితరులు ఉన్నారు.

సబ్సిడీపై జనుము, జీలుగ విత్తనాలు

చేవెళ్ల, మే 23 : మండల పరిధిలోని రైతులకు సబ్సిడీపై జనుము, జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి తులసి తెలిపారు. మండలానికి 240 క్వింటాళ్ల జనుము, 8 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు వచ్చాయని, 60 శాతం సబ్సిడీపై విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. జనుము 40 కిలోల బస్తాను రూ. 1448, జీలుగ బస్తా 30 కిలోలు రూ.1,116 చెల్లించి తీసుకెళ్లాలని సూచించారు. పట్టా పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్ కాపీలను అందజేసి రైతు వేదికల్లో పర్మిట్లు రాయించుకొని ముడిమ్యాల్ పీఏసీఎస్ కార్యాలయంలో విత్తనాలు తీసుకోవాలని సూచించారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల
చిత్రంతో పునఃప్రారంభమవుతున్న థియేటర్స్
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి (Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound) 11.30,2.45,6.30,9.45
కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీసాయిరాం 70ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,10.30,1.00,3.30,6.00,8.30,11.00
ఎం.పి మాల్ - కాచిగూడ 10.50,1.50,4.50,7.50,10.50
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.00,1.05,1.20,4.05,4.25,7.00,7.15,10.00,10.25
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,1.30,4.30,7.30,10.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.10,2.00,4.50,7.40,10.30
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.30,4.30,7.30,10.30
సినిమాస్ - బాలానగర్ 11.10,2.00,4.50,7.40,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,2.05,5.00,7.55,10.50

నేడే బ్రహ్మాండమైన విడుదల


శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.35pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 2.05pm
PVR ఎస్2 నోమ - మల్లాపూర్ 7.10pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.05pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.05am
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.50am
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.35pm
మిరజ్ సినిమాస్ - బాలానగర్ 12.10pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35pm
ఎస్2 70 - వరంగల్ 9.10pm | వేణుమాల్ - నిజామాబాద్ 11.25am | శ్రీనివాస 70ఎంఎం - కరీంనగర్
LIGHTHOUSE CINE MAGIC 9246547212

నేడే బ్రహ్మాండమైన విడుదల


శాంతి 70ఎంఎం - నారాయణగూడ 6.00,9.00
వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 2.40pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00am
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 1.40pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50am
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.35pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.40am
మిరజ్ - బాలానగర్ 5.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.25am
మిరజ్ - చందానగర్ 12.10pm
PVR ఎస్2నోమ - మల్లాపూర్ 4.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.40pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45pm
SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

నేడే బ్రహ్మాండమైన విడుదల


సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.40pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 5.05pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 11.20am
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.10pm
PVR బికాప్ - హైటెక్‌సిటీ 4.50pm
సినిమాస్ - బాలానగర్ 10.50pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.40pm
సినిమాస్ - చందానగర్ 10.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 12.00pm
CONTACT: 7799172022

విజయవంతమైన 2వ వారం


లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.30am
NTR CINEMAS & RUSHIKESHWAR FILMS 9030161717, 9849076540

నేడే బ్రహ్మాండమైన విడుదల


దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 12.05pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.10pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00am
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15am
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 2.00pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.35pm
SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల


PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.35pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 2.20pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.15am
SKML MOTION PICTURES Through GANESH BHARI 9296509333

విజయవంతమైన 4వ వారం


సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.15,10.45
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.30pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,1.15,4.20
సినీ ప్లానెట్ - కొంపల్లి 7.45pm
GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 4వ వారం


AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.20,7.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.20pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 6.40pm
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50,5.05
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.50pm
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.45,4.50
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.40pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.40pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.45,9.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm
GLOBAL CINEMAS LLP

కల్యాణం.. కమనీయం



స్వామివారి విగ్రహమూర్తులను తరలిస్తున్న భక్తులు

- వైభవంగా చెన్నకేశవస్వామి పరిణయ వేడుక
- ఉట్లపల్లి దేవునిగుట్టకు పెద్దఎత్తున తరలివచ్చిన భక్తజనం.. హాజరైన ప్రముఖులు

కందుకూరు, మే 23 : మండల పరిధిలోని ఉట్లపల్లి దేవునిగుట్టపై వెలసిన శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో గురువారం స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు తేరటి లక్ష్మణ్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో వేద పండితులు రేవెళ్ల రాజు శర్మ ఉదయం సర్వదేవతల అభిషేకాలు, సుదర్శన హోమం, శ్రీరుద్రహోమం, ఆంజనేయ హోమాలను నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీలక్ష్మీచెన్నకేశస్వామి తిరు కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. మండంలోని దాసర్లపల్లి, సాయిరెడ్డిగూడ, కందుకూరు, కొత్తగూడ, దెబ్బడగూడ, గ్రామాల భక్తులతో పాటు కడ్తాల్ మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు షామియానాలు ఏర్పాటు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కాగా, స్వామివారి కల్యాణానికి చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి, బీజేపీ పంచాయతీ సెల్ రంగారెడ్డి జిల్లా మాజీ కన్వీనర్ సాధ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ఇ.రాంచంద్రారెడ్డి, ఎంపీటీసీ బి.మల్లేష్, నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, నిమ్మ అంజిరెడ్డి, ఊటు మహేందర్, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా అనంతపద్మనాభుడి కల్యాణం

- హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూర్, మే 23 : మండల పరిధిలోని పెంజర్ల గ్రామ శివారులో గల శ్రీదేవి, భూదేవి సమేత అనంతపద్మనాభస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజు గురువారం స్వామివారి కల్యాణ మహోత్సవం ఆలయ పాలకమండలి చైర్పర్సన్ అనితారెడ్డి ఆధ్వర్యంలో కనుల పండువగా నిర్వహించారు. ఈనెల 21న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు స్వామివారి కల్యాణంతో ముగిశాయి. వేదపండితుల ఆధ్వర్యంలో వైభవంగా కల్యాణం నిర్వహించారు. పలువురు దంపతులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు, కల్యాణం జరిపించారు. సాయంత్రం పెంజర్ల గ్రామంలో దేవతా మూర్తులతో భారీ ఊరేగింపు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. దేవాలయ పాలకమండలి ఆధ్వర్యంలో పెద్దయెత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకుని శంషాబాద్‌కు చెందిన శ్రీనటరాజా డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో దేవతామూర్తుల నృత్యాలతో భక్తులను అలరింపజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే శంకర్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, స్థానిక ఎంపీపీ పి.మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీలు దేశాల అంజమ్మ, రవీందర్‌రెడ్డి, కొమ్ము కృష్ణ, సింగిల్‌విండో మాజీ చైర్మన్ మామిడి జనార్దన్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు ఎమ్మె సత్యనారాయణ, ఎం.శివశంకర్‌గౌడ్, జె.గోవర్ధన్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి, అంబటి ప్రభాకర్, ఎల్లారం శేఖర్‌రెడ్డి, అగ్గనూరు విశ్వం, రాంరెడ్డి, విక్రంరెడ్డి, భీంరెడ్డి, దయానంద్‌గుప్త, రవినాయక్, సుధాకర్, వన్నం బాల్‌రాజ్, దామోదర్‌రెడ్డి, దేశాల భీమయ్య, కుమ్మరి రమేష్, పాముల రమేష్, నవీన్‌చారి, జగన్, సురేష్‌గౌడ్, శ్రీశైలం, సాయి తేజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పాలకమండలి సభ్యులు



అనంత పద్మనాభస్వామి కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు



వెంకటాపూర్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి కల్యాణంలో భాగంగా మాంగళ్యాన్ని చూపుతున్న అర్చకుడు

కనులపండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

ఘట్‌కేసర్ రూరల్, మే 23: మండలంలోని వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి కల్యాణం గురువారం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, నిత్యహోమం, బలిహరణ కార్యక్రమాలు జరిపించారు. అనంతరం ఆలయ ఆవరణలోని కల్యాణ మండపాన్ని పచ్చని తోరణాలతో సుందరంగా అలంకరించి అమ్మవార్లను, స్వామివారిని ప్రతిష్ఠించారు. ఆలయ చైర్మన్ ఉదారి వేణుగోపాల్ స్వామివారికి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారి కల్యాణం గురించి భక్తులకు వివరించారు. అమ్మవార్లకు, స్వామివారికి జీలకర్ర బెల్లం సమర్పించారు. వేదపండితులు భక్తులకు మాంగళ్యధారణ చూపించి కల్యాణం చేయించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు, స్వామివారికి ఓడిబియ్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు కందుల నవీన్, శంకర్, లింగం, రామకృష్ణారెడ్డి, గుర్రం కళావతి, కట్ట శేఖర్, ఆలయ ఈవో లగడపాటి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం జరిపించారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ నీరుడి రామారావు, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నీరుడి గీతాశ్రీనివాస్ బాల్‌రాజ్, బుర్ర వెంకటేష్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, కర్రె రాజేష్, వినోద్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

రాహుల్‌ను కలిసిన మల్లు రవి

ఆమనగల్లు, మే 23: టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి గురువారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు ఢిల్లీలోని ఏపీ భవన్‌లో రెస్టారెంట్ ప్రారంభించడానికి వచ్చిన రాహుల్‌గాంధీని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు మల్లు రవి పేర్కొన్నారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళి, తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు ఆయన తెలిపారు.



రాహుల్ గాంధీతో మల్లు రవి



విద్యార్థుల యుని ఫారంలను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

విద్యార్థుల యూనిఫాం సకాలంలో అందజేయాలి

- అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

ఘట్‌కేసర్ రూరల్, మే 23: విద్యార్థులకు యునిఫారంలను సకాలంలో అందజేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అభిషేక్ అగస్త్య కుట్టు మిషన్ కేంద్రం మహిళలను ఆదేశించాడు. మండలంలోని కొర్రెములలోని కుట్టుమిషన్ కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. మహిళలు కుడుతున్న విద్యార్థుల పాఠశాల యూనిఫాంలను పరిశీలించారు. వచ్చేనెలలో పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థులకు యూనిఫాంలు కుట్టి సకాలంలో అందించాలన్నారు. యూనిఫాం విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కరుణాకర్‌రెడ్డి

షాద్‌నగర్ అభివృద్ధికి సహకరించండి

- మంత్రిని కోరిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి బర్త్‌డే విషెస్

షాద్‌నగర్/మహేశ్వరం, మే 23 : షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కోరారు. గురువారం మంత్రి కోమటిరెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే నగరంలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని చటాన్‌పల్లి వద్ద నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. షాద్‌నగర్ పట్టణాభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు వీర్లపల్లి పేర్కొన్నారు. అదే విధంగా వెంకట్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో మహేశ్వరం మండలం తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్వరం అభివృద్ధికి సహకరించాలని కరుణాకర్‌రెడ్డి మంత్రికి వివరించగా సానుకూలంగా స్పందించినట్లు కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

మరమ్మతుల పేరిట అక్రమాలు

- పారిశుధ్య విభాగంలో అడ్డగోలుగా చెల్లింపులు
- ఎక్కడి వాహనాలు అక్కడే
- రెండు నెలలకే మళ్లీ మరమ్మతులు

తాండూరు, మే 23: తాండూరు పారిశుధ్య విభాగంలో అక్రమాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వాహనాల మరమ్మత్తుల ఖర్చు పేరిట ఖజానా నుంచి డ్రాఅవుతున్నాయి. వాహనాలు మాత్రం ఇప్పటి మూలన పడ్డాయి తప్ప చెత్తసేకరణకు వెళ్లడం లేదు. లక్షల్లో నిధులు ఖర్చవుతుండటంతో వార్డుల్లోకి చెత్త వాహనాలు రాకపోతుండడంతో పారిశుధ్యంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. వివరాలు ఇలా ఉన్నాయి. తాండూరు మున్సిపాలిటీలో చెత్త సేకరణ నిమిత్తం 28ఆటోలు, 10ట్రాక్టర్లు, రెండు టిప్పర్లు ఉన్నాయి. నాలుగేళ్ల కిందట కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్లకు సరైన సమయంలో సర్వీసింగ్ లేక తరుచూ మరమ్మతులకు గురవుతున్నాయి. మరమ్మతులు చేయించాలని కౌన్సిల్ తీర్మానం కూడ చేశారు. అనంతరం మరమ్మతుల పనిని కాంట్రాక్టర్‌కు అప్పగించారు. అంతవరకు బాగానే ఉంది. అయితే మరమ్మతులు చేయించే విషయంలో మాత్రం ఇంజనీరింగ్, పారిశుధ్యం విభాగం అధికారుల నిర్లక్ష్యం కమిషనర్ పర్యవేక్షణ లేక పోవడంతో మూడు నెలలకే ఆటోలు, టిప్పర్లు ట్రాక్టర్లు మూలనపడ్డాయి. మరమ్మతులు చేయించినందుకు సదరు కాంట్రాక్టర్‌కు రూ.5.50లక్షల నుంచి రూ.7లక్షల వరకు చెల్లింపులు చేశారు. ఆటోలు మరమ్మతులు సరిగ్గా చేయకపోవడం నామమాత్రంగా తూతూమంత్రం చేయ డంతో మళ్లీ మూలనపడ్డాయి. 10ఆటోలు మరమ్మతు కార్యాలయం వెనక భాగంలో ఉన్నాయి. నిధులుచెల్లించే ముందు పరిశీలించకపోవడంతో ఆటోలు మరమ్మతుకొచ్చాయని సిబ్బంది వాపోతున్నారు. వార్డుల్లో చెత్తవాహనాలు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేస్తుండడం, ఎక్కడబడితే అక్కడ చెత్తవేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రెండు నెలల కిందట రిపేర్ అయిన జేసీబీకి ఇటీవల రూ.2లక్షలు వెచ్చించి మరమ్మతులు చేయించారు. మళ్లీ తాజాగా జేసీబీని మరమ్మతులకు తరలించారు. మిషన్ భగీరథ పనులకు ఈ జేసీబీని వినియోగించడమే మరమ్మతులకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయి. రెండు టిప్పర్లు మరమ్మతులకు నోచుకోక మూలన పడ్డాయి. ఈ టిప్పర్లకు మరమ్మతు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



తాండూరు మున్సిపాలిటీలో మరమ్మతులకు వాహనాలు



మెకానిక్ షెడ్డులో ఉన్న మరమ్మతులకు గురైన ఆటోలు



రిపేర్ అయిన మళ్లీ మరమ్మతుకు గురైన జేసీబీ

నిబంధనలు జాన్తానై!

అవుషాపూర్‌లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

- సెట్‌బ్యాక్‌లు లేకుండానే ఇళ్ల కట్టడాలు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

ఘట్‌కేసర్ రూరల్, మే 23: గ్రామాల్లో పాలకవర్గాలు లేకపోవడంతో జోరుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. జి+2కు అనుమతులు తీసుకొని జి+3 నుంచి 4 నిర్మాణాలు, భవనాలకు సెల్లార్లు కడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అవుషాపూర్, వెంకటాపూర్, కొర్రెముల, ఘనాపూర్ తదితర గ్రామాల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. మొన్నటి వరకు అధికారులు ఎన్నికల పనుల్లో నిమగ్నం కావడంతో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. అనుతుల్లేని సెల్లార్లు నిర్మిస్తున్నారు. సెట్‌బ్యాక్‌లు లేకుండ నిర్మాణాలు చేపడుతున్నారు. అవుషాపూర్‌లో జోరుగా జి+3, 4 నిర్మాణాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు అనుమతి లేకుండానే సెల్లార్ నిర్మాణం చేపట్టాడు. కేపాల్ సమీపంలో సెట్‌బ్యాక్‌లు లేకుండానే ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చేడడం లేదు. ఇప్పటికైనా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం

ఇటీవలే అవుషాపూర్ పంచాయతీకి ఇన్‌చార్జి కార్యదర్శిగా వచ్చాను. గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకుంటా. కేపాల్ సమీపంలో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్‌కు హెచ్ఎండీఏ అనుమతి ఉంది. కానీ పంచాయతీ అనుమతి తీసుకోలేదు. ఇక్కడ సెట్‌బ్యాక్ గురించి తెలుసుకొని చర్యలు తీసుకుంటా.

\- వేణుగోపాల్‌రెడ్డి, అవుషాపూర్ పంచాయతీ కార్యదర్శి

ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



ఎదులాబాద్‌లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వివరాలు అడిగితెలుసుకుంటున్న విజయేందర్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మే 23: వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మిగిలి ఉన్న ధాన్యాన్ని వెంటనే సేకరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని మాదారం, ఎదులాబాద్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకురాగానే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం సేకరణలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్నీసంచులు, టార్పాలిన్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. ధాన్యసేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి అధికారులకు ప్రతీఒక్కరు అప్రమత్తంగా ఉండి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో జిల్లాలో ధాన్యసేకరణ పూర్తిచేయాలన్నారు. ధాన్యాన్ని సేకరించిన వెంటనే ట్యాబ్‌లోకి అప్‌లోడ్ చేసి రైతులకు బిల్లులు సకాలంలో వచ్చేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్‌నాయక్, డీసీఎంస్ ఉమ్మడి జిల్లా మేనేజర్ పాండురంగం, జిల్లా ఇన్‌చార్జి మేనేజర్ వెంకట్‌రెడ్డి, అర్ఐ పద్మనాభచారి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నేడు పాలిసెట్

- ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- జిల్లా కేంద్రంలో మూడు సెంటర్లలో ప్రవేశ పరీక్ష
- దరఖాస్తు చేసుకున్న 1321 మంది అభ్యర్థులు

వికారాబాద్, మే 23 (ఆంధ్రజ్యోతి): ఈ విద్యా సంవత్సరం పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న పాలిసెట్ పరీక్షకు జిల్లాలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పాలిసెట్ శుక్రవారం ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు కొనసాగే పాలిసెట్ కోసం జిల్లా కేంద్రంలో మూడు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షకు మొత్తం 1321 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. కొంపల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 240 మంది విద్యార్థులను కేటాయించారు. ఎన్నేపల్లిలోని భృంగీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 600 మంది, శ్రీఅనంత పద్మనాభ (ఎస్ఏపీ) కళాశాలలో 481మంది విద్యార్థులను కేటాయించారు. ప్రవేశపరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒకగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని పాలిసెట్ జిల్లా సమన్వయకర్త ఎం.పరమేశ్వర్ తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించేది లేదని ఆయన స్పష్టంచేశారు. అభ్యర్థులు తమవెంట డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లతో పాటు బ్లూ లేదా బ్లాక్‌పెన్, హెచ్‌బీ బ్లాక్‌పెన్సిల్, ఎరేజర్ తీసుకుని రావాలని సూచించారు. హాల్ టికెట్ మీద ఫొటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్ట్ సైజ్‌ఫోటోను వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతిలేదని ఆయన స్పష్టం చేశారు. పాలీసెట్ పరీక్ష ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు.

కొత్లాపూర్ రేణుకా ఎల్లమ్మ జాతర ప్రారంభం

- నెల రోజులపాటు జరుగనున్న ఉత్సవాలు
- పొరుగు రాష్ట్రాల నుంచి భక్తుల రాక
- జూన్ 7న రథోత్సవం

తాండూరు రూరల్, మే 23: భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా వెలుగుతున్న తాండూరు మండల కొతాలపూర్ రేణుకా ఎల్లమ్మ జాతర గురువారం ప్రారంభమైంది. నెలరోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు దేవాదాయ, ధర్మాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో వెలిసిన కొత్లాపూర్ రేణు కా ఎల్లమ్మ ఆలయంలో శుక్ర, మంగళవారాల్లో వేలసంఖ్యలో భక్తులు తరలివస్తారు. జిల్లా లోని వివిధ గ్రామాలతోపాటు పొరుగు ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర, నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రత్యేక వాహనాలు, బస్సులు, రైళ్లలో జాతరకు తరలివస్తుంటారు. ముఖ్యంగా నూతనంగా వివాహం చేసుకున్న వధూవరులు అమ్మవారిని దర్శించుకుంటారు. ఉత్సవాల్లో భాగంగా బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నేవైద్యాలు సమర్పిస్తారు. ఆల య ప్రాంగణంలో నవ దంపతులకు ఓడిబియ్యం పోయడం సంప్రదాయంగా కొనసాగుతోంది. పరిసరాల్లోని పంటపొలాల్లో ప్రత్యేకంగా పిండి వంటకాలు చేసి అమ్మ వారికి సమర్పించి సహపంక్తి భోజనాలు చేస్తారు.



జూన్ 7న రథోత్సవం, సిడే

జాతరలో ప్రధానఘట్టమైన రథోత్సవాన్ని జూన్ 7వ తేదీన సాయంత్రం నిర్వహించనున్నారు. దీంతోపాటు జరిగే సిడే ఉత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివస్తారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు రాత్రిబసకోసం ఆలయంలో నిగదులను కేటాయిస్తారు. 24గంటలపాటు తాగునీటి సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు. వాహనాల పార్కింగ్‌కు ఐదెకరాలకుపైగా స్థలాన్ని సిద్ధం చేశారు. జూన్ 22న ఉత్సవాలు ముగియనున్నాయి. అందుకు తగిన ఏర్పాట్లు చేశారు.



రేణుకా ఎల్లమ్మ ఆలయం

ఎన్‌ఎంఎంఎస్‌కు ఎలిమినేడు విద్యార్థుల ఎంపిక


భానుప్రసాద్ శివరామరాజు

ఇబ్రహీంపట్నం, మే 23: కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్షల్లో ఇబ్రహీంపట్నం మండలం జెడ్పీహెచ్ఎస్ ఎలిమినేడు పాఠశాల విద్యార్థులు నేరెల్ల భానుప్రసాద్, నేరెల్ల శివరామరాజులు ప్రతిభ చూపి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మారోజు సుధాకర్ తెలిపారు. 8వ తరగతిలో హాజరయ్యే ఈ పరీక్షలో వీరిద్దరూ ప్రతిభ కనబరిచారని.. 9వ తరగతి నుంచి హయ్యర్ సెకండరీ స్థాయి విద్య(ఇంటర్) వరకు ఏడాదికి రూ.12,000 చొప్పున నాలుగేళ్లపాటు స్కాలర్‌షిప్ అందుకుంటారని చెప్పారు.

నేడు పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆమనగల్లు, మే 23: ఆమనగల్లు మండలం పోలెపల్లి 33 కేవీ విద్యుత్ లైన్ లో చెట్ల తొలగింపు కారణంగా నేడు(శుక్రవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సీతారామ్ తెలిపారు. పోలెపల్లి ఫీడర్ పరిధిలోని గ్రామాలు, ఇండస్ట్రీస్ లకు, విఠాయిపల్లి 11 కేవీ ఫీడర్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా మంగళపల్లి 11కేవీ లైన్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు, వ్యాపారులు అంతరాయాన్ని గుర్తించి సహకరించాలని కోరారు.

మొయినాబాద్ రూరల్ పరిధిలో..

మొయినాబాద్ రూరల్, మే 23 : విద్యుత్ తీగల మరమ్మతులు, అడ్డుగా ఉన్న చెట్లను తొలగించనున్న నేపథ్యంలో చిలుకూరు పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారి కె.రాజేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. నేడు(శుక్రవారం) ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అప్పారెడ్డిగూడ ఫీడర్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చిన్నషాపూర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చెప్పారు. ఈ రెండు గ్రామాల పరిధిలో పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ప్రజలు గమనించి అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ఆయన సూచించారు.

యాచారం మండల పరిధిలో..

యాచారం, మే 23 : మండలంలోని మంతన్‌గౌరెల్లి, చిన్నతూండ్ల సబ్‌స్టేషన్లలో మరమ్మతులతో పాటు ఎల్టీ, 11 కేవీ వైర్ల కింద చెట్ల నరికివేత కారణంగా నేడు(శుక్రవారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సందీప్‌కుమార్ చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

కాలనీలో ప్రత్యేక పారిశుధ్య పనులు


పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ లక్ష్మణ్

ఆమనగల్లు, మే 23 : ఆమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డు ఉదయ్‌నగర్ కాలనీలో గురువారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు మురుగు ఇళ్ల మధ్యలో చేరి కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందితో కలిసి మురుగు కాల్వలను పరిశీలించారు. మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని సూచించారు. వీలైనంత త్వరలో పనులను పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సూపర్‌వైజర్ ఎల్లయ్య, వార్డు ఆఫీసర్ సంతోష్, మున్సిపల్ సిబ్బంది జంతుక చిన్న, చిట్టిబాబు, గోపాల్, నర్సింహ, ప్రశాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తలకొండపల్లి, మే 23: మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన కురాకుల మల్లేశ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి గురువారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.3 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి రూ.3వేల ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో రవి కిరణ్ రెడ్డి, మహేశ్, నరేశ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి, మే 23: మండల పరిధిలోని మాదాయిపల్లి గ్రామానికి చెందిన గుళ్ల బాలయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ మృతుడి కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.3వేల ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ హైమావతిరామస్వామి, నాయకులు యాదయ్య, రామస్వామి, యాదయ్య, రఘురాములు, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

వైభవంగా నృసింహస్వామి కల్యాణం

- పెద్దఎత్తున పాల్గొన్న భక్తజనం

ఇబ్రహీంపట్నం, మే 23: ఇబ్రహీంపట్నం టౌన్‌లో బుధవారం రాత్రి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అలాగే మండల పరిధి పోచారం గ్రామంలో శ్రీ లక్ష్మీనృసింహస్వామి కల్యాణ మహోత్సవం గురువారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్, ఎంపీపీ కృపేష్, ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఓరుగంటి అరుణ నరేందర్, వంగేటి తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం : స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి


ఇబ్రహీంపట్నం : పోచారంలో నిర్వహించిన నృసింహస్వామి కల్యాణంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

దినదినాభివృద్ధిలో లేమూరు వేంకటేశ్వరాలయం

కందుకూరు, మే 23 : మండంలోని లేమూరు గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయం దినదినాభివృద్ధి చెందనున్నట్లు ఉత్తరాఖండ సర్వసంఘ పరిత్యాగి పురుషోత్తం మహరాజ్ అన్నారు. గురువారం ఆయన శ్రీశైలం పుణ్య క్షేత్రానికి వెళుతూ లేమూరు గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల ఏళ్ల క్రితం నిర్మించిన ఈ దేవాలయానికి ఎంతో చరిత్ర ఉందని, రానున్న రోజుల్లో నిత్యం భక్తుల సందడితో ఆలయం విరాజిల్లుతుందని తెలిపారు. గ్రామస్తులు, భక్తులు రాణాప్రతాప్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, గూడూరు మధుసూదన్‌రెడ్డి, డిల్లీ బాలకృష్ణ, సూరంపల్లి సురేష్, ఎం.త్రిపాఠి, తోశాంత్ త్రివేది, నవీన్‌రెడ్డి, శ్రీదేవి తదితరులున్నారు.


కందుకూరు : వేంకటేశ్వరాలయం సందర్శించి మాట్లాడుతున్న పురుషోత్తం మహరాజ్

మున్సిపాలిటీ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, మే 23: ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గ్రామాలతో పాటు మున్సిపాలిటీల అభివృద్ధికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధుల మంజూరుకు ప్రభుత్వ పరంగా కృషి చేయాలని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డిల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు రూ.10 కోట్లతో కార్యాచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఆమనగల్లు పట్టణంలో రూ.17.50 కోట్లతో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం పనులు వారం రోజుల్లో ప్రారంభించడం జరుగుతుందని నారాయణరెడ్డి తెలిపారు. నిలిచిపోయిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం పనులు కూడా వీలైనంత త్వరగా ప్రారంభించి పూర్తిచేసి వినియోగంలోకి తెస్తామని అన్నారు. డిగ్రీ కళాశాల తరగతులను కూడా ఈ ఏడాది నుంచి ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. ఎన్నికల కోడ్ మూలంగా నిలిచిపోయిన అన్ని అభివృద్ధి పనులను కోడ్ ముగియగానే యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అన్ని గ్రామాలు, తండాలకు బీటీ రోడ్లు నిర్మించడం జరుగుతుందని, కల్వకుర్తి ఎత్తిపోతల డీ-82 కాల్వ నిర్మాణం కూడా ఆగస్టు నాటికి పూర్తిచేయడం జరుగుతుందన్నారు. నాయకులు ఖాదర్ ఖాద్రీ, విజయ్ రాథోడ్, రవీందర్ తదితరులున్నారు.


సీఎం రేవంత్‌రెడ్డితో కసిరెడ్డి నారాయణరెడ్డి

సీఎంను కలిసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

సీఎం రేవంత్‌రెడ్డిని గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. హైదరాబాద్‌లో సీఎం నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో వృత్తినైపుణ్య శిక్షణా కేంద్రం ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించేందుకు తోడ్పాటు నందించాలని సీఎంను కోరగా సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా ఆమనగల్లులో వందపడకల ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సురభి వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

ఎయిర్‌వాల్వ్‌లకు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

శంకపల్లి, మే 23 : అలంఖాన్‌గూడలో మంచినీటి కొరత అనే కథనానికి అధికారులు స్పందించారు. ఎంపీడీవో వెంకయ్యగౌడ్, మిషన్ భగీరథ ఏఈ చంద్రమోహన్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి నవీన్ లు గురువారం ఉదయం గ్రామానికి చేరుకుని పంచాయతీ సిబ్బందితో పూడ్చివేసిన నల్లా వాల్వ్‌ల వద్ద తవ్వించారు. మట్టిని తీసి వాల్వ్‌లను పూర్తిగా అందుబాటులోకి తీసుకొచ్చారు. అదేవిధంగా పైపుల వద్ద ఏర్పడ్డ లీకేజీలకు మరమ్మతులు చేయించారు. అదేవిధంగా వాటర్‌మ్యాన్ మోహన్‌రెడ్డిని పిలిపించి నీటి సరఫరా సక్రమంగా చేపట్టేలా చూడాలని ఆయన ఆదేశించారు.


వాల్వ్ వద్ద మట్టిని తీయించిన ఎంపీడీవో వెంకయ్యగౌడ్, కార్యదర్శి నవీన్‌లు

'పంచాయతీల్లో సంక్షోభానికి బీఆర్ఎస్ విధానాలే కారణం'

కడ్తాల్, మే 23: రాష్ట్రంలో గ్రామ పంచాయతీల సంక్షోభానికి, సమస్యలకు గత బీఆర్ఎస్ ప్రభుత విధానాలే కారణమని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు ఏళ్ల కాలంగా బిల్లులు ఇవ్వకుండా అప్పటి సర్పంచ్‌లను వేదనకు గురి చేసిందని ఆయన పేర్కొన్నారు. కడ్తాల మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభానికి గత ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. దారి తప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కేంద్రం ప్రభుత్వం గతంలో విడుదల చేసిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనులకు బిల్లు ఇవ్వకుండా దారి మళ్లించిందని తెలిపారు. డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీచ్యనాయక్, నాయకులు గురిగళ్ల లక్ష్మయ్య, రామచందర్‌నాయక్, యాదయ్యగౌడ్, శ్రీను, తదితరులున్నారు.

జీవాల పెంపకందారులు జాగ్రత్తలు తీసుకోవాలి


అమ్డాపూర్‌లో టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి దేవిరెడ్డి

మొయినాబాద్ రూరల్, మే 23 : వర్షాలు పడుతున్న నేపథ్యంలో జీవాల పెంపకందారులు వాటికి ఎటువంటి రోగాలు దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ దేవిరెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామంలోని దాదాపు 800 మూగ జీవాలకు చిటిక టీకాలను సిబ్బందితో కలిసి వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిటిక టీకాలు వేయడం ద్వారా జీవాలకు గొంతువాపు, తొడవాపు వ్యాధులను నివారించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. పాడిరైతులు జీవాలకు తప్పక టీకాలు వేయించుకోవాలని సూచించారు. తొలకరి వర్షపు జల్లులు పడుతున్న నేపథ్యంలో జీవాలకు ఎలాంటి రోగాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి


నగదు అందిస్తున్న నిర్వాహకులు

చేవెళ్ల, మే 23 : యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఇక్కరెడ్డిగూడ గ్రామానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చేవెళ్ల మండల పరిధిలోని చనువల్లికి చెందిన ఎండీ నిజాముద్దీన్, ఎం.విజయ్‌కుమార్‌ల స్మారక క్రికెట్ టోర్నమెంట్ గ్రామంలో నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్ గురువారం జరిగింది. టోర్నమెంట్‌లో కెకెఆర్, సీఎస్‌కె జట్లు తలపడగా మొదటి బహుమతి కెకెఆర్ గెలుచుకుంది. కాగా, టోర్నమెంట్‌లో గెలుపొందిన ప్రైస్ మనీని బాధిత వ్యక్తుల కుటుంబాలకు అందించాలన్నదే ముఖ్యఉద్దేశ్యం అని నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి కింద గెలుపొందిన రూ.30 వేలు నిజాముద్దీన్ కుటుంబానికి.. రెండో బహుమతి కింద రూ.15వేలు విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులకు అందించారు. నాయకులు శ్రీనివాస్‌చారి, రాజేందర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భూపతిరెడ్డి, తిరుపతిరెడ్డి, జైపాల్‌రెడ్డి, వెంకటేశ్, బాలకృష్ణారెడ్డి, నర్సింలు, దీపక్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికలకు సన్నద్ధం కావాలి


సమావేశంలో మాట్లాడుతున్న బాషయ్య

మంచాల, మే 23 : స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దన్నె బాషయ్య పిలుపునిచ్చారు. బీజేపీ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం గురువారం మంచాలలో జరిగింది. ఈ సందర్భంగా దన్నె బాషయ్య పాల్గొని మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో రికార్డు స్థాయిలో బీజేపీ ఎంపీ సీట్లు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే రెండు, మూడు నెలల్లో స్థానిక సమరం జరుగనుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పాండాల జంగయ్య, కిసాన్‌మోర్చా రాష్ట్ర నేత మారమోని శ్రీశైలం, పాండు, రమేష్, రాజేందర్‌రెడ్డి, నూకం రాజు, మోహన్‌రెడ్డి, శేఖర్ రెడ్డి మల్ల శ్రీశైలం, జగదీశ్వర్‌రెడ్డి, నర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అడ్డుగా వస్తున్నాయని నరికేస్తున్నారు..

- విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్న చెట్లు
- అడ్డదిడ్డంగా నరికేస్తున్న ట్రాన్స్‌కో సిబ్బంది


నజ్దిక్‌సింగారం పాఠశాల ఆవరణలో ఏపుగా పెరిగిన చెట్లను నరికిన ట్రాన్స్‌కో సిబ్బంది

యాచారం, మే 23 : మండలంలోని నజ్దిక్‌సింగారం, తక్కళ్లపల్లి, మేడిపల్లి, మాల్, తమ్మలోనిగూడ, చింతపట్ల, నల్లవెల్లి తదితర గ్రామాల్లో పదేళ్లక్రితం హరితహారం కింద నాటిన మొక్కలు నేడు ఏపుగా పెరిగి చల్లని నీడనిస్తున్నాయి. ఎండాకాలంలో బాటసారులు, ద్విచక్రవాహనాదారులు ఎండ వేడిమి భరించలేక కొద్దిసేపు చెట్ల కింద సేద తీరుతున్నారు. కాగా, ఎల్టీ, 11 కేవీ వైర్లకు అడ్డుగా ఉన్నాయని ఏపుగా పెరిగిన మొక్కలను ట్రాన్స్‌కో అధికారులు నరికేస్తున్నారు. అయితే, మొక్కలు నాటే సమయంలోనే తగిన చర్యలు తీసుకుంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు. విద్యుత్ సరఫరాకు అడ్డంగా ఉన్నట్లు ట్రాన్స్‌కో అధికారులు అడ్డదిడ్డంగా నరకడాన్ని చూసి స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నజ్దిక్‌సింగారం ప్రాథమిక పాఠశాల ఆవరణ పచ్చని చెట్లతో కంటి ఇంపుగా ఉంది. వేసవిలో ఉపాధ్యాయులు చెట్లకింద బోధన చేస్తుంటారు. నేడు రెండు చెట్లనూ నరికివేయడంతో ఎస్ఎంసీ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.


తక్కళ్లపల్లి-మేడిపల్లి గ్రామాల మధ్యన చెట్లను నరికేసిన సిబ్బంది

క్రైం కార్నర్

వేసవి సెలవులకు వెళ్లి.. అనంత లోకాలకు

- కారు రివర్స్ తీస్తుండగా ఢీకొని బాలిక దుర్మరణం

షాద్‌నగర్ రూరల్, మే 23: వేసవి సెలవులకు చిన్నమ్మ ఇంటికి వెళ్లిన బాలిక కారు(బొలెరో) ఢీకొని మృతిచెందిన సంఘటన షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం గ్రామ పంచాయతీ పెద్దయ్యగడ్డ తండాలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కొత్తూరు మండలం కొడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గాజీగూడ తండాకు చెందిన కావ్య(16) ఇటీవల 9వ తరగతిలో ఉత్తీర్ణత సాధించింది. వేసవి సెలవులు కావడంతో రెండు రోజుల క్రితం ఆమె చిన్నమ్మ పెద్దయ్యగడ్డ తండాలోని ఇంటికి తీసుకెళ్లింది. గురువారం తిరిగి ఆ బాలిక సొంతూరుకు వెళ్లాల్సి ఉండగా.. చిన్నమ్మ కుమారుడికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో శుక్రవారం తీసుకెళ్తానని చెప్పింది. ఈక్రమంలో ఇంటి బయట కావ్య నిలిచి ఉండగా తండాకు చెందిన సీతారాం నాయక్ అనే వ్యక్తి ఇంటి ముందు ఉన్న బొలెరో వాహనాన్ని వేగంగా రివర్స్ తీశాడు. దాంతో కావ్యకు బలంగా తగిలి కిందపడి పోయింది. తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి తల్లి కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ప్రతాప్‌లింగం తెలిపారు.

కారును ఢీకొన్న లారీ

- త్రుటిలో తప్పిన పెను ప్రమాదం
- కారు డ్రైవర్‌కు స్వల్పగాయాలు


నుజ్జునుజ్జయిన కారు వెనుక భాగం

మొయినాబాద్, మే 23 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి స్టేజీ సమీపంలో గురువారం సాయంత్రం ఈ సంఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి ఓ లారీ చేవెళ్ల వైపు వెళుతోంది. ఈక్రమంలో కేతిరెడ్డిపల్లి స్టేజీ వద్దకు రాగానే రోడ్డు పక్కన ఆగి ఉన్న మరో లారీ రోడ్డు పైకి వచ్చింది. ఇంతలో చేవెళ్ల వైపు వెళుతున్న కారు డ్రైవర్ సడన్‌బ్రేక్ వేయడంతో వెనకాల నుంచి వస్తున్న మరో లారీ కారును బలంగా ఢీకొంది. కారు వెనుక భాగం నుజ్జునుజ్జయ్యింది. కాగా, ప్రమాదంలో నగరంలోని షేక్‌పేటకు చెందిన కారు డ్రైవర్ వెంకయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. ఈమేరకు అతడు మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీపీ సుకన్యబాషా

యాచారం, మే 23 : వానాకాలంలో డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పల్లెవైద్యులు ఉదయం పదిన్నర గంటల నుంచి సాయంత్రం వరకు రోగులకు అందుబాటులో ఉండి సేవలందించాలని యాచారం ఎంపీపీ కొప్పు సుకన్యబాషా యాచారం ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం యాచారం మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో వైద్యసిబ్బంది, పల్లెవైద్యులతో ఆమె సమావేశమై ఆసుపత్రి పనితీరుపై సమీక్షించారు. తాము సేవలందిస్తున్నా ఆసుపత్రుల్లో తగిన వసతులు లేవని, తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్డి లేదని, కనీసం విద్యుత్ సౌకర్యం లేదని పల్లెవైద్యులు ఎంపీపీ దృష్టికి తెచ్చారు. పల్లె వైద్యశాలల్లో వసతులను ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీపీ చెప్పారు. పల్లె వైద్యశాలలకు పక్కా గదులు కట్టించడంపై ఉన్నతాధికారులతో మాట్లాడనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉన్న సబ్‌సెంటర్లలో తాగునీటి వసతి లేదని, కనీస వసతులు లేవని ఏఎన్ఎంలు ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో సబ్‌సెంటర్లలో వసతులు కల్పించడం కోసం పంచాయతీ కార్యదర్శులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. మూడునెలలుగా వేతనాలు చెల్లించలేదని పల్లె వైద్యులు ఎంపీపీకి వివరించడంతో డీఎంహెచ్‌వోతో మాట్లాడి వేతనాలు అందేలా చూడాలని చెప్పారు. సమావేశంలో డాక్టర్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


చల్లబడిన వాతావరణం.. ప్రబలుతున్న వ్యాధులు!

- డయేరియాతో సతమతమవుతున్న ప్రజలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు


యాచారం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

యాచారం, మే 23 : మండలంలో గత పది రోజులుగా పలు గ్రామాల్లో డయేరియాతో జనం తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. వాతావరణంలో ఏర్పడిన మార్పుల కారణంగా తాగునీరు కలుషితం కావడంతోనే వ్యాధులు ప్రబలుతున్నట్లు వైద్యసిబ్బంది చెబుతున్నారు. యాచారం ప్రభుత్వాసుపత్రిలో ప్రతీరోజు 15 నుంచి 30మంది చికిత్స పొందుతున్నారు. నిత్యం 185 నుంచి 200 మంది వరకు రోగులు వస్తుండగా కనీసం 25 మందికి గ్లూకోజ్ బాటిళ్లు(సెలైన్లు) ఎక్కిస్తున్నారు. కాగా, గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు బ్లీచింగ్ పౌడర్ చల్లించడంతో పాటు ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్‌లను శభ్రం చేసి స్వచ్ఛమైన నీటినందిస్తున్నా జనం రోగాలతో బాధపడుతున్నారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నా.. డయేరియా వంటి వ్యాధులు ఎలా ప్రబలుతున్నాయో తోచడం లేదని కార్యదర్శులు వాపోతున్నారు. మండలంలోని పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా రోగులు చికిత్స పొందుతున్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు మార్గదర్శకం


అంబలి పంపిణీ చేస్తున్న శేఖర్ రెడ్డి

కడ్తాల్, మే 23 : సామాజిక సేవా కార్యక్రమాల నిర్వాహణలో లయన్స్‌క్లబ్ స్వచ్ఛంద సంస్థలకు మార్గదర్శకంగా నిలుస్తుందని లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ ఎ. శేఖర్‌రెడ్డి అన్నారు. సేవా కార్యక్రమాల నిర్వాహణలో స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు పోటీపడాలని ఆయన కోరారు. కడ్తాల మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి కేంద్రాన్ని గురువారం లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డితో కలిసి శేఖర్‌రెడ్డి సందర్శించారు. సభ్యులతో కలిసి స్థానికులకు అంబలి పంపిణీ చేశారు. 80 రోజులుగా అంబలి కేంద్రాన్ని నిర్వహిస్తున్న చెన్నకిషన్‌రెడ్డి అభినందించారు. వేసవిలో ప్రయాణికుల, బాటసారుల సౌకర్యార్థం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అనేక చోట్ల అంబలి కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని శేఖర్‌రెడ్డి వివరించారు. క్లబ్ సభ్యులు తదితరులున్నారు.